విశాలాంధ్ర కృష్ణా జిల్లా

26న షర్మిల తిరువూరు రాక

విశాలాంధ్ర-తిరువూరు: పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఏప్రిల్ 26న తిరువూరు విచ్చేస్తున్నట్లు ఇండియా కూటమి తిరువూరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి లాం తాంతియా కుమారి తెలిపారు. శనివారం తిరువూరు కాంగ్రెస్ కార్యాలయం లో కూటమి ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ 26న షర్మిల ఎన్నికల ప్రచారం నిమిత్తం వస్తున్నందున జనసమీకరణలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. సమావేశంలో మేడా సురేష్, తిరువూరు మండలపార్టీ అధ్యక్షుడు పల్లెపాటి శ్రీనివాసరావు, లక్ష్మీ దాస్, జీవన్ బాబు, పిడపర్తి లక్ష్మీకుమారి, ఉయ్యూరు అనసూయ, దారా మాధవి, కొత్తగుండ్ల గోపాలకృష్ణ, గంజా కృష్ణమోహన్, డాక్టర్ కడియాల నాగేశ్వరరావు, బొడ్డు ప్రకాశరావు, సీపీఐ నాయకులు మాలపాటి ఉదయ్, షేక్ నాగుల్ మీరా, సుబానీ, సీపీఎం నాయకులు ఎస్ నాగేశ్వరరెడ్డి, చినబాబు పాల్గొన్నారు.

భగ్గుమంటున్న"సూరీడు"

విశాలాంధ్ర-కూచిపూడి: గత వారం రోజులుగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో నిప్పులు చెరుగుతున్న సూర్యుడు ఆదివారం ఒక అడుగు ముందుకేసి ఉదయం 6.30 గంటల నుంచే తన ప్రతాపాన్ని తనకున్న డిగ్రీల ద్వారా ప్రజలకు చూపించి హెూ ఒత్తించారు. ఉదయం ఏడు గంటలకే 27 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతతో ప్రారంభమైన ఆదివారం క్రమేణాగంట గంటకు పెరుగుతూ మధ్యాహ్నం ఒంటిగంటకు 40 డిగ్రీలకు చేరుకుంది. దీనికి తోడు ఉదయం 9 గంటల నుంచి వేడిగాలులు,వడగాలులు వీచటంతో ప్రజలు రోడ్డుమీదికి రావడానికి భయపడ్డారు. ఈ సమయంలో ఇళ్ళ దగ్గరే ఉండి కాలక్షేపం చేశారు.. ఈ ఉష్ణోగ్రతలకుఏసీలు పనిచేయక, పంఖాలుకుసైతం గాలి తగ్గింది. ఈ సందర్భంగాపలువురు సమీపంలోని చెట్ల నీడలను ఆశ్రయించారు.. అలాగే మధ్యాహ్నం నుంచి పెరిగిన ఉష్ణోగ్రతలు సాయంత్రంకు కొంతమేరకుతగ్గినా వేడిగాలులే వేశాయి. పలు ప్రైవేట్ ఆస్పత్రులలో వడదెబ్బ బాధిత రోగుల సంఖ్య పెరుగుతోంది. ఏదేమైనా వచ్చే నెలలో ఉష్ణోగ్రతల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అనే ఆందోళన ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

కార్మిక హక్కుల సాధనే ఏఐటీయూసీ లక్ష్యం

- ఏఐటీయూసీ, సీపీఐ జిల్లా కర్యదర్శి తాతయ్య

విశాలాంధ్ర - గుడివాడ : కార్మికుల సాధన కసం ఏర్పడిన ఏఐటీయూసీ కార్మిక పక్కుల కోసం నిరతరం పోరాటం చేస్తుందని ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్, జిల్లా సీపీఐ కార్యదర్శి టి.తాతయ్య అన్నారు. ఆదివారం స్థానిక ఏలూరురోడ్డులోని ఏఐటీయూసీ కార్యాలయంలో శేషుబాబు అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కృష్ణాజిల్లా ఏఐటీయూసీ కన్వీనర్ సీపీఐ జిల్లా కార్యదర్శి తాతయ్య మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల పర్వదినం మేడే వేడుకలను వాడ వాడలా ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. ప్రపంచ కార్మికులు హక్కుల కోసం అనేక పోరాటాలు నిర్వహించుకోవడంతోనే కొన్ని హక్కులను సాధించుకోవడం జరిగిందన్నారు. మేడే రోజున కార్మికుల హక్కుల కోసం మళ్ళీ పోరాటాలకు సిద్ధంగా ఉండలన్నారు. ఈ సమావేశంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు గూడపాటి ప్రకాష్‌బాబు, ప్రధాన కార్యదర్శి సీహెచ్ సత్యనారాయణ, కార్మిక సంఘాల నాయకులు రామకృష్ణ, వెంకన్న, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండలి నామినేషన్

- విశాలాంధ్ర అవనిగడ్డ : సోమవారం ఉదయం మండలి బుద్ధప్రసాద్ నామినేషన్‌కు నియోజకవర్గంలోని 6 మండలాల నుండి జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలివచ్చి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీల అధ్యక్షులు ఆదివారం కోరారు. జనసేన, తెలుగుదేశం,బిజెపి పార్టీల నేతలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున తరలిరావాలని జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు కోరారు.

వైసీపీ నుండి జనసేనలోనికి భారీ చేరికలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి జనసేన పార్టీలోనికి భారీగా చేరికలు జరిగాయి. నియోజకవర్గ కూటమి జనసేన అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ సమక్షంలో ఆదివారం మండలి స్వగృహంలో చల్లపల్లి మండలం మంగళాపురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు నల్లమోతు వీరయ్య, మంగళాపురం వార్డు సభ్యులు, మట్టా వెంకటేశ్వరరావు, వైసిపి యూత్ నాయకులు బొర్రా రాజ్‌కుమార్‌లు వైసిపి ని వీడి జనసేన తీర్థం తీసుకోగా జనసేన కండువాలను మండలి బుద్ధప్రసాద్ పార్టీలోనికి ఆహ్వానించారు. కోడూరు మండల అగ్నికుల క్షత్రియ కోర్సు అధ్యక్షులుగా ఉన్న కోలా వెంకటేశ్వరరావు వైసిపిని వీడి జనసేన తీర్థం తీసుకోగా మండలి జనసేన కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించి మాట్లాడారు. కోలా వెంకటేశ్వరరావు జనసేన పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందని బుద్ధప్రసాద్ అన్నారు. వెంకటేశ్వరరావులతో పాటుగా అగ్నికుల క్షత్రియ విశ్వనాధపల్లి గ్రామ నాయకులు కొప్పనాతి సుధాకర్ జనసేన కండువా కప్పుకున్నారు. జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ బాసు నాంచారయ్య నాయుడు, కోడూరు మండల జనసేన, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మర్రి గంగయ్య, బండె శ్రీనివాసరావు, ఎం.పి.టి.సి సభ్యులు కొప్పనాతి సత్యనారాయణ, కొప్పనాతి అంజి, జనసేన పార్టీ నాయకులు తోట దామోదర్, దుడ్డు మురళి, కొప్పనాతి సత్యనారాయణ, నాంచారమ్మ అమ్మవారి దేవస్థాన మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ ముమ్మిరిశెట్టి శ్రీనివాసరావు, భోగినేని సోమశేఖర్‌రావుల పాల్గొన్నారు.

సంక్షేమం భద్రతా ప్రగతి అందిస్తాం

- వల్లభనేని బాలశౌరి, కొల్లు రవీంద్రలు

విశాలాంధ్ర బ్యూరో- మచిలీపట్నం : సంక్షేమం భద్రతా ప్రగతికి పెద్దపీట వేస్తామని టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి ఓటమి విజయానికి ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని మచిలీపట్నం పార్లమెంటు కూటమి అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, మాజీ మంత్రి ,బందరు అసెంబ్లీ అభ్యర్థి కొల్లు రవీంద్ర అన్నారు. ఆదివారం స్థానిక ఆరవ డివిజన్ కొబ్బరి తోటలో వల్లభనేని బాలశౌరి ,కొల్లు రవీంద్ర, విస్తృతంగా పర్యటించి డివిజన్ ప్రజల సమస్యలు క్షుణ్ణంగా తెలుసుకున్నారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బంద్రెడ్డి రామకృష్ణ, , ఆరవ డివిజన్ ఇంచార్జ్ దిలీప్, మాదివాడ రాము, గొర్రెపాటి గోపీచంద్, పివీ ఫణి కుమార్, సర్కార్ తోట ఇన్చార్జి గంట సురేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో 'కూచిపూడి'

- ఇబ్బందులు ఎప్పటికీతీరేను?
- వాగ్దానాలకే పరిమితమవుతున్న అభివృద్ధి
- చివరి మజిలీకి కొరవడిన ప్రశాంతత

విశాలాంధ్ర-కూచిపూడి కృష్ణాజిల్లా పామర్రు నియోజకవర్గంలోని కూచిపూడి (మొవ్వ మండలం) మారుమూల గ్రామమైనా ఆ గ్రామంలో పుట్టిన శాస్త్రీయ నృత్యంతో దేశ విదేశాలలో పేరు ప్రఖ్యాతులుగాంచి వేలాదిమందినాట్యాచార్యులను తయారు చేసింది. అంతటి పేరు ప్రఖ్యాతులు సంపాదించిన ఈ గ్రామం పలు సమస్యలసుడిగుండంలో కొట్టుమిట్టులాడు తోంది.ఈ గ్రామం పేరెన్నికగన్న నాట్యాచార్యులకుఎందరికో జన్మనిచ్చింది. అయితే ప్రస్తుతం గ్రామంలో తిష్టవేసిన సమస్యలపై దృష్టిపెట్టే నాధుడే కరువవటంతో దీర్ఘకాలంగా ఆ సమస్యలు అలానే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్న చందాన ఉన్నాయి. గ్రామంలోప్రజలకు కనీసఅవసరాలైన ఆఖరుమజిలీ(స్మశాన వాటిక) కూడా సరైన రీతిలో లేదు. అది రేపోమాపోకూలేస్థితిలో ఉంది. అయితే దీనినిపట్టించుకునే నాధుడే కరువైనాడు. అది కూడా చాలీచాలని స్థితిలో భీమనది డ్రైన్‌పై మూడు నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించారు. దానిలోని ఇనపచువ్వలన్నీ బయటకు వచ్చి భయంకరంగా మారింది. ఈ నేపధ్యంలో ఆఖరి మజిలీ కార్యక్రమం కూడా ప్రశాంతతగా జరిగే స్థితి లేదు. 2021 ప్రాంతంలో సంభవించిన కరోనా సమయంలో శవాలను కాల్చాలన్నా,పూడ్చాలన్నా పడిన బాధలు వర్ణనాతీతం!!. ఇదిలా ఉంటే క్రిస్టియన్ శవపేటికలనుపాతేసేచోటు సైతం లేక ఇటీవల రైతుల పొలాల గట్ల వద్ద (తల భాగంలో) పాతేయటంపరిపాటిగా మారింది. దీనితో రైతుల ఆందోళనలు పెరిగిపోయాయి.ఏ ఊర్లో చూసినా స్మశానాల స్థలాలు ఇంచుమించుగా ఎకరం అరకరం స్థలాల్లోనే కనబడుతున్నాయి. అయితే కూచిపూడి లో మాత్రం కేవలం సెంటు లోపుస్థలంలోనే కొనసాగుతోంది.దీనికోసం పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులుగా నుండి తిరిగి వైయస్సార్సీపి అభ్యర్థిగా పోటీల్లోనున్న కైలే అనిల్ కుమార్ సైతం దృష్టిసారించి స్మశాన సమస్యను పరిష్కరించాలని సూచిస్తున్నారు.లిడంపింగ్ యార్డ్ లేక కాలవ కట్టలే చెత్తకు నిలయాలులి అదేవిధంగా కూచిపూడి గ్రామంలో12 వార్డులుండి ఇంచుమించు 3000 జనాభా కలిగిన ఈ గ్రామానికి డంపింగ్ యార్డ్ సమస్య దశాబ్దాల నుంచి పట్టిపీడిస్తోంది. ప్రస్తుతం వేసవికాలం కాబట్టి భీమనది డ్రైన్.కట్టల వద్ద పోసి తగలబెడుతున్నారు. అయితే ఆ ప్రాంత రైతులు అడ్డంకులు పెడుతున్నా బతిమాలి చెత్తాచెదారం పోసుకోవాల్సిన స్థితి ఏర్పడింది. వర్షాకాలం అయితే రోజుల తరబడి చెత్త తీయ(లే)ని పరిస్థితి కొనసాగుతోంది. భీమనది కాలువ కట్టలపై పోసుకోవడానికి ఆ ప్రాంత రైతులు చెత్త మూలంగా తమ పంట పొలాలు దెబ్బతింటున్నాయని రైతులు ఆందోళన చేస్తున్నారు. అయితే ఆ సమయంలో వారిని బతిమాలేటప్పటికీ పంచాయతీ పాలక మండలికి, సిబ్బందికి తల ప్రాణం తోకకు వస్తోంది. అప్పుడప్పుడు రాత్రిపూట వాహనాల ద్వారా దూర ప్రాంతాలలోపోయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

కూచిపూడి కి మురుగుపోయే దిక్కులేదు

గ్రామంలోలక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన పక్కాడ్రైనులు అలంకారప్రాయంగాఉన్నాయి. దానిలో నీరు ఎటు పోక దుర్గంధం వెదజల్లుతోంది. పామర్రు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డివై దాసు హయాం లో దరిదాపు ఒక కోటి 80 లక్షల రూపాయలతో నిర్మించారు. పక్కా డ్రైన్ నిర్మాణ సమయంలో కాంట్రాక్టర్లు సాంకేతిక పరంగా నిబంధనలను పాటించకపోవడంతో ఎక్కడ ఉన్న నీరు అక్కడే నిలబడి దుర్గంధం వెదజల్లుతున్నా పంచాయతీ ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలోనే ఉంది. గతప్రభుత్వం హయాంలో సుమారుఏడుకోట్ల రూపాయలతో అంతర్గత డ్రైనేజీ వ్యవస్థనుఏర్పాటు చేయడానికి సన్నాహాలు సైతం చేశారు. అప్పటి శాసనసభ్యురాలు ఉప్పులేటి కల్పన ఈ పనుల నిర్మాణానికి సిలికానాంధ్ర సంజీవిని వైద్యాలయం సమీపంలో శంకుస్థాపన చేసి భూమి పూజ చేశారు. ఇది జరిగి 7నుంచి8 సంవత్సరాలుకావస్తున్నా పనులు చేపట్టకపోగా సాంకేతిక కారణాలతో దానికి గండి పడింది. ఇన్ని సమస్యలతో అతలాకుతలమవుతున్న కూచిపూడి నాట్యానికి పుట్టినిల్లు అయిన కూచిపూడి పై ప్రజా ప్రతినిధులు, అధికారులు దృష్టి పెట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని గ్రామస్తులు వేడుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా గ్రామంలోని ప్రధాన సమస్యలపై గ్రామ పంచాయతీ దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, దీనికై ప్రస్తుత శాసనసభ్యులుగానున్న కైలే అనిల్ కుమార్ సైతం దృష్టి పెట్టాల్సిన ఆవశ్యకతఎంతైనా ఉందని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

గ్రామాల్లో పెరుగుతున్న రాజకీయ'వేడి'

విశాలాంధ్ర-కూచిపూడి వచ్చే నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికలతో గ్రామాలలో రాజకీయవేడిప్రజ్వరిల్లుతోంది. దీనిలో భాగంగానే పామర్రు నియోజకవర్గానికి తలబడుతున్నప్రధాన పార్టీ అభ్యర్థులు మైకుప్రచారాలతో ఊదరగొడుతున్నారు. అధికార పార్టీ తరపున తిరిగి రంగంలో నిలిచిన ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి (ఎన్ డి ఏ) అభ్యర్థి వర్ల కుమార్ రాజా ప్రచారంలో దూసుకుపోతున్నారు. అలాగే ఇండియా కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీపీఐ, సీపీఎం పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి మాజీ శాసనసభ్యులు డివై దాస్ వీరిద్దరి కంటే ప్రచారంలోవెనకబడినట్టుగానే కనిపిస్తోంది. వైయస్సార్సీపి, టీడీపీ అభ్యర్థుల గెలుపు కోసం ఆయా అభ్యర్థుల రక్తసంబంధీకులతో పాటు కుటుంబ సభ్యులు సైతం వేరువేరుగా ప్రచారాల్లో పాల్గొంటున్నారు.

ఒకపక్క సూర్యుడి వేడి ఇంకొకపక్క రాజకీయ వేడితో గ్రామాలు అట్టుడికి పోతున్నాయి. ఈనెల 24న బుధవారంతెలుగుదేశం అభ్యర్థి కుమార్ రాజా, కాంగ్రెస్ అభ్యర్థి డివై దాస్ లు పామర్రు తమ నామినేషన్లు దాఖలు చేయ నున్నారు. అలాగే వైఎస్ఆర్సిపి అభ్యర్థి అనిల్ కుమార్ ఈనెల 25వ తేదీన గురువారం పామర్రు లోనే రిటర్నింగ్ఆఫీసర్ వద్ద తమ నామినేషన్ వేయనున్నారు. అధికార పార్టీ తరపున మచిలీపట్నం పార్లమెంటు స్థానానికి పోటీపడుతున్న పేరెన్నికన్నక్యాన్సర్ వైద్యనిపుణులు డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర రావు, ఎన్డీఏ కూటమిఅభ్యర్థిగాజనసేన తరపున ప్రస్తుత పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి ప్రచారాలుముమ్మరంగానే సాగిస్తున్నారు. ఈ దశలో వైసీపీ, టీడీపీ , జనసేన పార్టీల అభి మా నులు కార్యకర్తలు తమ పార్టీ గెలుస్తుందంటేతమ పార్టీ గెలుస్తుంది అంటూ పందాలకు కాలు దువ్వుతున్నట్లుప్రచారం జోరుగా సాగుతోంది. దీనితో ఏ నలుగురు ఒకచోట భూమి కూడిన ఎన్నికల ప్రస్తావనే చోటు చేసుకుంటుంది. ఈఎన్నికల పుణ్యమాని బంధువుల మధ్య స్నేహితుల మధ్య రాజకీయ మనస్పర్ధలు తలెత్తుతున్నాయి. ఈ మనస్పర్ధలు ఎంత దూరం తీసుకెళ్తాయో అన్నది చూడాల్సిందే.

జనసేన అభ్యర్థులను గెలిపించాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులకు గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి అఖండ మేజారిటీ చేకూర్చాలని తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు అన్నారు. మండల పరిధిలోని పులిగడ్డ గౌడ పాలెంలో ఎన్.డి.ఎ కూటమి జనసేన పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థిగా వల్లభనేని బాలశౌరి, అవనిగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్‌ను అఖండ మేజారిటీతో గెలిపించాలని జనసేన, టిడిపి నేతలు ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఆదివారం ఉదయం నిర్వహించిన ఇంటింట ప్రచారంలో మండల టీడీపీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, మండల ప్రధాన కార్యదర్శి కర్రా సుధాకర్, ఎస్.సి సెల్ అధికార ప్రతినిధి గుంటూరు వినయ్ బాబు, విశ్వనాధుని మురళి, మండలి రాంమోహన్, కోట సాయి, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మండలి శివ ప్రసాద్, పులిగడ్డ గ్రామ పార్టీ అధ్యక్షులు మండలి ఉదయ్, ఉపాధ్యక్షులు బత్తుల పవన్, కార్యదర్శి మండలి నవీన్, దుట్టా చందు, ఐటి విభాగంకు చెందిన మండలి రాంగోపాల్, మండలి లోకేష్, మండలి సుబ్రహ్మణ్యంలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమ పాలనే నా లక్ష్యం

- వైసీపీ అభ్యర్థి ఉప్పాల రాము

విశాలాంధ్ర - బంటుమిల్లి : ప్రజాసంక్షేమ పాలనే లక్ష్యం గా నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటు వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని పెడన నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి ఉప్పాల రాము అన్నారు .మండల పరిదిలోని అర్తమూరు గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామంలో ప్రజా దీవేన కార్యక్రమంలో బాగంగా ఆదివారం గ్రామాలలో ఎన్నికలప్రచారాన్ని నిర్వహిస్తు గడపగడపకు వెళ్ళి ఉప్పాల రాము ఓట్లను అభ్యర్ధించారు .ఈ సందర్భగా ఆయన మాట్లడుతూ ప్రజాసంక్షేమ పాలనే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి పరిపాలన సాగిందని మరల వైఎస్ జగన్ మోహనరెడ్డిని గెలిపించుకుని మరింత అభివృద్ధి ,సంక్షేమాలకు శ్రీకారం చుడదామని అన్నారు ప్రజా సేవలో ముందుంటాననే నమ్మకంతో పెడన నియోజకవర్గంలో నన్ను నమ్మి శాసనసభ అభ్యర్థిగా అవకాశాన్ని కల్పించిన జగనన్న నమ్మకన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రమాణం చేస్తున్నానంటూ ఎన్నికల ప్రచారంలో పాల్గోన్నారు ఎం ఎల్ ఎ అభ్యర్ధిగా నాకు ,బందరు పార్లమెంటు అభ్యర్థి అయిన సింహాద్రి చంద్రశేఖరావు ఎన్నికల గుర్తులైన ఫ్యాన్ గుర్తిపై తమ పవిత్రమైన రెండు ఓట్లను వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను వేడుకున్నారు .ఈ కార్యక్రమంలో అర్తమూరు సర్పంచ్ బొర్ర రమేష్ వైసీపీ నాయకులు ,కార్యకర్తలు ,అభిమానులు ,మహిళలు పాల్గొన్నారు .

మండలిని గెలిపించి ఉత్తమ సమాజం నిర్మించుకోవాలి

- తెలుగు భాషా ఉద్యమ సమైక్య అధ్యక్షులు సోముల లక్ష్మణబాబు

విశాలాంధ్ర- అవనిగడ్డ : మండలి బుద్ధప్రసాద్‌ను గెలిపించి ఉత్తమ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని తెలుగు భాషా ఉద్యమ సమైఖ్య అధ్యక్షులు సోముల లక్ష్మణ బాబు అన్నారు. ఆదివారం అవనిగడ్డలో కూటమి జనసేన అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. తెలుగు భాషా పరిరక్షకులు మండలి బుద్ధప్రసాద్ అని, 2003లో తెలుగు భాషా ఉద్యమ సమైఖ్యను ప్రారంభించడం జరిగిందని, 20 సంవత్సరాలుగా మండలి బుద్ధప్రసాద్‌తో కలిసి తెలుగు భాష కోసం పోరాటం చేస్తున్నామన్నారు. తెలుగు భాషలోనే పరిపాలన జరగాలని, మాతృభాషలోనే భోదన జరగాలనేది దీని ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. అప్పట్లో ఇదే విషయంపై తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతో చర్చించగా ఆయన స్పందించి తెలుగు ప్రాదికార సంస్థను ఏర్పాటు చేయించారని, తెలుగులో పరిపాలన జరగాలని జీవో ను కూడా తీసుకువచ్చారన్నారు. కానీ వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత మాతృ భాషను తుంగలో తొక్కారని, బోధన విషయంలో అభిప్రాయ బేధాలు ఉన్నప్పటికి మాతృభాషను విభేదించడం మంచిది కాదన్నారు. రానున్న ఎన్నికల్లో ఎన్‌డిఏ ప్రభుత్వం ఏర్పడిన తరువాత కూటమి ప్రభుత్వం మాతృభాష గురించి పునరాలోచన చేయాలన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సైతం తెలుగు భాష గురించి తెలుగు జాతి కోసం పోరాటం చేసే వ్యక్తి అని మన నది- మన నుడి అనే పేరుతో అనేక కార్యక్రమాలు చేపట్టిన వ్యక్తి పవన్ కళ్యాణ్ అని ప్రపంచ వ్యాప్తంగా సుమారు 20 కోట్ల మంది తెలుగు ప్రజలు ఉన్నారని, అటువంటి తెలుగు ప్రజల కోసం తెలుగు భాషను ప్రపంచ భాషగా గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలుగు భాష పరిరక్షణకు నాడు మండలి వెంకట కృష్ణారావు, నేడు మండలి బుద్ధప్రసాద్ విశేష కృషి చేస్తున్నారన్నారు. అటువంటి బుద్ధప్రసాద్ నేడు ఎన్.డి.ఎ కూటమి ద్వారా అవనిగడ్డ నియోజకవర్గ అసెంబ్లీ కూటమి అభ్యర్ధిగా పోటీచేస్తున్నారని బుద్ధప్రసాద్ గెలుపు తెలుగు భాషా వికాసానికి మలుపు అని అన్నారు. ఆయనతో పాటుగా సాలమ శివరామకృష్ణ, యర్రంశెట్టి హనుమంతరావులతో పాటు పలువురు పాల్గోన్నారు.

100మంది వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర - గుడివాడ : బిల్లపాడు గ్రామ శివారు న్యూ మందపాడు, రిక్షా కాలనీకి చెందిని వంద మంది వైసీపీ కార్యకర్తలు వెనిగండ్ల రాము సమక్షంలో టిడిపిలో చేరారు. ఆదివారం స్థానిక ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో బిల్లపాడు, రిక్షా కాలనీ, మందపాడు న్యూ కాలనీకు చెందిన వైసిపి నాయకులు, మహిళాలు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళితో కలిసి వైసిపి కార్యకర్తలకు వెనిగండ్ల రాము పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ గుడివాడ పట్టణంలో ఉన్న త్రాగునీటి సమస్య ఒకటి చాలు కొడాలి నాని మాజీ ఎమ్మెల్యే అవాడనికి అన్నారు. కర్రే వెంకటగిరి, వేముల శివ, వేములపల్లి భవాని, మీసాల సూరిబాబు, కనపర్తి నాగమల్లేశ్వరరావు, తోటగిరి సాయి, కొమ్ము చంద్రశేఖర్, కల్లేపల్లి రామకృష్ణ, పార్వతి, జన్ను వినయ్, బక్కా శివకుమార్, వేమూరి ఆంజనేయులు, వడ్డే కోటేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబటి వర్ధంతి

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఘనంగా అంబటి బ్రహ్మణయ్య వర్ధంతిని దివిసీమలో నిర్వహించారు. దివంగత మచిలీపట్నం మాజీ పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు అవనిగడ్డ మాజీ శాసనసభ్యులు అంబటి బ్రహ్మణయ్య వర్ధంతిని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు తనయుడు, యువనాయకుడు వికాస్ అంబటి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించారు. తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయంలో ఆదివారం అంబటి వర్ధతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మణ, వేకనూరు పార్టీ అధ్యక్షులు మాదివాడ రత్తయ్య, కర్రా సుధాకర్, బిసి నాయకులు, మోగావత్తు గోపి, లుక్కా శ్రీను, అడపా వెంకటేశ్వరరావులతో పాటు వైసిపి నేతలు జడ్.పి.టి.సి చింతలపూడీ లక్ష్మీనారాయణ, ఆకుల శేషుబాబు, లతో పాటు పలువురు ఆ పార్టీ నేతలు పాల్గోని ఘనంగా నివాళ్ళు అర్పించారు.

బీసీల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర- కంచికచర్ల: బీసీల అభివృద్ధి వారి సంక్షేమ ఒక టీడీపీ పార్టీతోనే సాధ్యమని రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి అన్నారు. కంచికచర్ల మండల పరిధిలోని వేములపల్లి గ్రామం నందు టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు కోగంటి బాబు ఆధ్వర్యంలో జయహెూ బీసీ హ్యేబీటేశన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన బీసీలను ఉద్దేశించి మాట్లాడుతూ బీసీల అభివృద్ధి ఒక్క తెలుగుదేశం పార్టీ కె సాధ్యమని చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హయాంలో బీసీల అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్ళుగా భావించారన్నారు.ఆనాడు చంద్రబాబు నాయుడుచేతి వృత్తుల వారికి బీసీ కార్పొరేషన్ ద్వారా ఎన్నో రుణాలు అంద జేసి బీసీ కులాల ఆర్థిక పురోగతికి ఎంతగా నో దోహదపడ్డారన్నారు.నేడు ఈ రాష్ట్ర సీఎం జగన్మోహన్ రెడ్డి బీసీ కులాల వారిని ను పట్టించుకోక పోగా వారికి నిలువ నీడ లేకుండా చేసిన ఘనత ఈ జగన్మోహన్ రెడ్డికి దక్కిందని గురుమూర్తి ఎద్దేవా చేశారు. అందుకు బీసీలు అంత ఏకతాటిపై నడిచి ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి మీ ఓటు ద్వారా చెప్పాలని గురుమూర్తి బీసీలకు పిలుపునిచ్చారు.నందిగామ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్లు కల్పించి న ఏకైక నాయకుడు మన చంద్రబాబు నాయుడు అన్నారు.రాష్ట్రంలో బీసీలు మరల ఆర్థిక పురోగమన సాధించాలంటే మన చంద్రబాబునాయుడుకే ఓట్లు వేసి గెలిపించాలని కనపర్తి బీసీలకు సూచించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అల్లాడి కోటేశ్వరరావు మైనార్టీ జిల్లా నాయకులు ఎండి అల్లి పాషా,ఎన్టీఆర్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మరక శ్రీనివాస రావు,జిల్లా బీసీ సెల్ కార్యదర్శి జనిగొర్ల నరసింహారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ముక్కుపాటి నరసింహారావు,ముక్కులేటి పావని,బాగినేని సీతమ్మ, తదితర బీసీ నాయకులు ఈ పాల్గొన్నారు.

నియోజకవర్గాలకు ఎన్నికల పరిశీలకులు నియామకం

విశాలాంధ్ర-బ్యూరో మచిలీపట్నం: జిల్లాలో ఎన్నికల నిర్వహణ తీరు పరిశీలించేందుకు, ఎన్నికలు సజావుగా జరిగేందుకు కేంద్ర ఎన్నికల సంఘం పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాలకు పరిశీలకులను నియమించిందని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. 11-మచిలీపట్నం పార్లమెంటు నియోజక వర్గానికి ఎన్నికల వ్యయ పరిశీలకులుగా రుషబ్ గుప్తా, ఐఆర్ఎస్ ని ఎన్నికల సంఘం నియమించిందని, వీరు ఈనెల 18వ తేదీన జిల్లాకు చేరుకుని నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నారని తెలిపారు. మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు మచిలీపట్నం అసెంబ్లీ, పెడన, అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికల సాధారణ పరిశీలకులుగా జాన్ కింగ్స్ లే ఏ.ఆర్. ఐఎఎస్ ని ఎన్నికల సంఘం నియమించింది అన్నారు. వీరు ఈనెల 24వ తేదీన జిల్లాకు చేరుకుంటారని తెలిపారు. గన్నవరం, గుడివాడ, పామర్రు, పెనమలూరు అసెంబ్లీ నియోజకవర్గాలకు సాధారణ పరిశీలకులుగా నియించబడిన నరహరి సింగ్ బంగర్ ఐఏఎస్, ఈనెల 23వ తేదీ జిల్లాకు రానున్నారని తెలిపారు. మచిలీపట్నం, పామర్రు, పెనమలూరు, అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికల వ్యయ పరిశీలకులుగా ప్రవీణ్ చౌహన్ ఐఆర్ఎస్ న గుడివాడ గన్నవరం పెడన అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికల వ్యయ పరిశీలకులుగా వికాస్, ఐసిఏఎస్ లను ఎన్నికల సంఘం నియమించిందని వీరు ఈనెల 17వ తేదీ నుండి జిల్లాలో వారికి కేటాయించిన నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నారని తెలిపారు.

అవనిగడ్డలో వెల్లువిరిసిన ఆధ్యాత్మిక శోభ

విశాలాంధ్ర-అవనిగడ్డ : అవనిగడ్డలో ఆధ్యాత్మిక శోభ వెల్లువిరిసింది. లక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయ ఆవరణలో గల గీతామందిరంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవం ఎంతో ఆధ్యాత్మిక శోభ వెల్లువిరిసింది. ఆదివారం ఉదయం జరిగిన ఈ కార్యక్రమంలో వేలాదిగా భక్తులు పాల్గోని జీవ ధ్వజ స్తంభ ప్రతిష్ఠా మహోత్సవం, విమాన శిఖర ప్రతిష్ఠా మహోత్సవాలను తిలకించారు. బిజెపి నాయకులు భోగాధి రమాదేవి, ఎం.పి.పి తుంగల సుమతీదేవి, ధనుంజయరావు(లండన్) హోమాల్లో పాల్గోన్నారు. అనంతరం స్వామి వారికి శాంతి కళ్యాణ మహోత్సవం నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు తిలకించారు. సుమారు 20 వేల మందికి అన్నసంతర్పణ జరుగగా ఆలయ ధర్మకర్త యర్రంశెట్టి శ్రీహరిబాబు ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు.

గ్రామ దేవతగా లంకమ్మవారు

విశాలాంధ్ర- అవనిగడ్డ : దివిసీమలోని అవనిగడ్డలో గ్రామ దేవతగా వీరాజిల్లుతున్న అమ్మవారు లంకమ్మ అమ్మవారు. కోరిన వారికి కొంగు బంగారమై దినదినాభివృద్ధి చెందుతున్న గ్రామ దేవత లంకమ్మ అమ్మవారు. కొన్ని వందల సంవత్సరాల క్రితం లంకమ్మ అమ్మవారు గ్రామ దేవతగా కొలువై ప్రజల రక్షణ బాధ్యతను చేపట్టినట్లుగా చరిత్ర తెలుపుతుంది. దేవతల నిలయం అయిన దివిసీమలో ప్రధాన కేంద్రంలో కొలువై ఉన్న లంకమ్మ అమ్మవారు కేవలం అవనిగడ్డకే కాకుండా దివిసీమ దేవతగా పూజలు అందుకోవడం విశేషం. వందల ఏళ్ళ క్రితం కృష్ణానదికి వరదలు వచ్చిన సమయంలో గుంటూరు జిల్లా ప్రాంతం నుండి ఒక రూపంలో కొట్టుకొచ్చిన అమ్మవారు అవనిగడ్డ సమీపంలో ఒక ప్రదేశంలో ఆగి తన చుట్టూ పుట్టను ఏర్పాటు చేసుకుని ఆవాసమై ఉంది. మొదట పుట్టగా భావించిన అవనిగడ్డ ప్రజానీకం పుట్ట నుండి దేదీప్యమైన కాంతులు వెదజల్లడం గమనించారు. అదే కాలంలో రజకులకు చెందిన ఒక వ్యక్తికి అమ్మ వారు కలలో కనిపించి నేను లంకమ్మను మీ ఊరి ని కాపాడటానికి వచ్చాను, నన్ను మీ ఊరికి తీసుకువెళ్ళి పూజలు చేస్తే మీ గ్రామ సంరక్షణ చేపడతానని చెప్పినట్లు ఒక కథనం. కలగాంచిన రజకులు ఈ విషయమై గ్రామ పాలకులైన కాండ్రేంగుల జమీందారు వద్దకు వెళ్ళి విషయాన్ని తెలియచేస్తారు. అందట జమీందార్ వేద పండితులను వెంట పెట్టుకుని భక్త జనులతో కూడి ఆ పుట్టను తొలగించి చూడగా అందులో దివ్యరూపంతో ఉన్న విగ్రహం బయటపడింది. వెంటనే జమీందార్ ఆ విగ్రహాన్ని తన గృహానికి తీసుకువచ్చి పూజాదికాలు నిర్వహించారు. ఆ విధంగా పూజలు అందుకుంటున్న సమయంలోనే అకస్మాత్తుగా ఊరిలో మసూచి వ్యాధి ప్రబలి ప్రజలు బాధపడుతున్న వేల లంకమ్మ అమ్మవారు జమీందారు వారికి కలలో కనిపించి నాకు గుడి కట్టించి ఉత్సవాలు చేయండి, నేను ఊరిని కాపాడతాను అని చెప్పినట్లు, అందుకు అంగీకరించిన జమీందార్ అయిన శ్రీనివాస జగనాధరావు పంతులు క్రీ.శ.1763లో వారి పొలంలో కొంత భాగాన్ని అమ్మవారికి సమర్పించగా తంగిరాళ్ళ వీరరాఘవయ్య అందులో మందిర నిర్మాణం చేపట్టి అమ్మవారిని మంత్ర సహితంగా ప్రతిష్టించినట్లుగా కథనం మనకు వినబడుతుంది. మంగళవారం అమ్మవారి వార్షిక జాతర నిర్వహించేందుకు వేద పండితులు ము హూర్తం నిర్ణయించగా, ఆలయ అధికారులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఏర్పాట్లను నిర్వహిస్తున్నారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసరావు భక్తులు కోడ్‌ను అనుసరించి మ్రొక్కుబడులు చెల్లించుకోవాలని కోరారు.

23న వెనిగండ్ల, 25న కొడాలి నానిలు నామినేషన్లు

విశాలాంధ్ర - గుడివాడ : ఎన్నికల కోలహలం గుడివాడలో పూర్తిస్థాయిలో ప్రారంభమైయింది. ఇరుపార్టీల నేతలు వారి బలబలాలను చూపించేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము, ఈ నెల 23 తేదిన భారీ ర్యాలీతో నామినేషన్ వేసేందుకు సిద్ధంగా అయ్యారు. వైసిపి అభ్యర్థిగా మాజీ మంత్రి, తాజ మాజీ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు ఈ నెల 25వ తేదిన నామినేషన్లు వేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారు. గత రెండు రోజుల క్రితం టిడిపి, వైసిపి నేతలు ఈ నెల 22వ తేదిన గంట వ్యవధిలో నామినేషన్లు వేస్తున్నట్లు ఇరుపార్టీల నాయకులకు సమాచరం అందజేశారు. అయితే పోలీసులు అనుమతి లేకపో వడంతో ఇరుపార్టీలు వారి నామినేషనల తేదిల మార్పు చేసుకున్నారు. అసలు టిస్టు ఏమింటంటే ఇరు పార్టీలు 22వ తేదిన ఒక సెట్టు నామినేషన్లు వేయునట్లు సమాచరం.

నిరుద్యోగ సమస్య పరిష్కారంతోనే రాష్ట్రం అభివృద్ధి : దక్షిణామూర్తి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : నిరుద్యోగ సమస్య పరిష్కారం చేస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని జై భారత్ నేషనల్ పార్టీ సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర దక్షిణామూర్తి తెలిపారు. అదివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జెడి లక్ష్మీనారాయణ జై భారత్ నేషనల్ పార్టీని స్థాపించారు.ఆ పార్టీ తరపున సెంట్రల్ నియోజకవర్గం అభ్యర్థిగా తనను పోటీ చేయటానికి అనుమతి ఇవ్వటంతో ఈనెల 20న నామినేషన్ వేశానని అన్నారు.మా పార్టీ గుర్తు టార్చ్ లైట్ అన్నారు.నగరంలో డ్రైనేజీ సంబంధించిన సమస్యలు తీవ్రంగా ఉన్నాయని వాటి పరిష్కారానికి కృషి చేస్తా అన్నారు. మా పార్టీ గుర్తు బ్యాటరీ టార్చ్ గుర్తుపై ఓట్లు వేసి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు నాగలక్ష్మి,సునీల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట:వర్ధమాన్ వికాస్ ఆర్గనైజేషన్ అధ్వర్యంలో వన్ టౌన్ రాజకుమారి థియేటర్ సమీపంలోని గుజరాతి పాఠశాల ప్రాంగణంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ దుర్గా శేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా స్థానికులతో పాటు ఆయన కూడా కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వర్ధమాన మహావీర్ జయంతిని పురస్కరించుకొని గుజరాతి పాఠశాల ప్రాంగణంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వన్టౌన్ ఎస్ఐ రమ్యసి ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు.

సత్యమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు

విశాలాంధ్ర- నందిగామ: నందిగామ మండలం అంబారు పేట గ్రామం లో వేంచేసియున్న శ్రీ సత్యమ్మ అమ్మ వారి ఆలయంలో జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు,ఆలయ ఈవో పామర్తి సీతారామయ్య పర్య వేక్షణలో అర్చక స్వాముల నంది గామ సుబ్బారావు శర్మ ఆధ్వర్యంలో శ్రీ సత్యమ్మ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ విశేష అర్చనలు మూల మంత్ర హెూమా ధి క్రతువు లునిర్వహించారు. మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ ప్రభ బండ్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. గ్రామ భక్త బృందం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నసంతర్పణ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

డాక్టర్ నాగ మల్లేశ్వరికి ఘన సన్మానం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సమాజ సేవే పరమావధిగా ముందుకు సాగుతున్న హెల్పింగ్ టుగెదర్ 2009 చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్, హెల్పింగ్ టూ గెదర్ వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు, ఎక్స్ రే ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్ కొరంగి నాగ మల్లేశ్వరిని ఘనంగా సన్మానించారు. ఆదివారం గాంధీనగర్ కౌతా కళా వేదికలో శాతవాహన కళాశాల ఉపాధ్యాయురాలు కే.సీతాదేవి ఆధ్వర్యంలో పుష్పాంజలి రిదిమ్స్ అధ్యక్షుడు సింగర్, యాంకర్ ఆర్.యల్.బాలాజీలు మల్లేశ్వరికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీతాదేవి మాట్లాడుతూ మల్లేశ్వరి గత కొన్నేళ్లుగా హెల్పింగ్ టుగెదర్ 2009 చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సమాజిక సేవలు నిరంతరం అందిచారన్నారు. తన శిష్యురాలుగా చెప్పుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. అలాగే బాలాజీ మాట్లాడుతూ మల్లేశ్వరికి సమాజ సేవకు గుర్తింపు వచ్చి డాక్టరేట్ చిన్న వయస్సులోనే రావడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతి సామాజిక సంస్థకు కూడా గౌరవం దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి షేక్.షఫీవుల్లా, హేమంత్‌రావు, రహిమా, డాక్టర్ బ్రహ్మదేశం వసంత కుమార్, కొండాయగుంట రాము, సాయి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ఎన్నికల కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర -విజయవాడ (వన్‌టౌన్): రాబోయే ఎన్నికల్లో టిడిపి, బిజేపి, జనసేన పార్టీల కూటమి గెలుపు తథ్యం అని విజయవాడ పార్లమెంట్ కూటమి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. స్థానిక 34వ డివిజన్, కేదారేశ్వరపేట, 3వలైన్లో ఆదివారం టిడిపి నాయకులు మహమ్మద్ సుభాని, మహమ్మద్ విజయలక్ష్మీ ఏర్పాటు చేసిన కూటమి కార్యాలయ ప్రారంభ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కేశినేని శివనాథ్ కూటమి కార్యాలయాన్ని ప్రారంభించారు. 34వ డివిజన్ లో కూటమి కార్యాలయాన్ని ఏర్పాటు చేసిన టిడిపి నాయకులు మహమ్మద్ సుభాని, మహమ్మద్ విజయలక్ష్మీ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ నాయకులు ఎంఎస్ బేగ్, బిజేపి నాయకులు పైలా సోమినాయుడు, ప్రముఖులు గంటా, మాదవ చంగలరావు, ఆడపాల వసంత్, డివిజన్ నాయకులు జగదీష్, శివ, తేజ, మహమ్మద్ కాజా తదితరులు పాల్గొన్నారు.

గన్నవరం మూడు నామినేషన్లు దాఖలు

విశాలాంధ్ర- గన్నవరం: నియోజక వర్గ శాసనసభకు మూడు నామినేషన్స్ దాఖలు చేశారు. గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ ఒక సెట్ దాఖలు చేశారు. ఎమ్మెల్యే సతీమణి వల్లభనేని పంకజాశ్రీ పేరు మీద ఒక్క సెట్ దాఖలు చేశారు స్వతంత్ర అభ్యర్థిగా బలాన్ని హరీష్ నామినేషన్ దాఖలు చేశారు.ఈకార్యక్రమంలో యంపీపీ అనగాని రవి గొలుసు శివ భారత్ రెడ్డి, మాజీ సర్పంచి నీలం ప్రవీణ్ కుమార్ (బాలు) నీడమర్తి రంగారావు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన యూపీఎస్సీ పరీక్షలు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఎన్‌టీఆర్ జిల్లాలోని విజయవాడ నగరంలో నిర్వహించిన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) నేషనల్ డిఫెన్స్ అకాడమీ, నేవల్ అకాడమీ, కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. మొత్తం 1,872 మంది అభ్యర్థులు పరీక్షలు రాసేందుకు వీలుగా ఏర్పాటు చేసిన 5 పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆదివారం సందర్శించారు. ఎస్ఆర్ఆర్ కళాశాల, బిషప్ అజర య్య జూనియర్ కళాశాలలోని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వివిధ సెషన్లలో జరిగే పరీక్షల్లో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు .

చెక్‌పోస్టుల వద్ద నిరంతర నిఘా

- కలెక్టర్ ఎస్.డిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఎలాంటి ప్రలోభాలకు తావులేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయడం జరిగిందని మద్యం, డబ్బు, విలువైన వస్తువుల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద కట్టుదిట్టంగా నిరంతర నిఘా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. ప్రకాశం బ్యారేజ్ వద్ద పోలీస్ చెక్‌పోస్టును కలెక్టర్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహనాల తనిఖీ, చెక్‌పోస్టు వద్ద కార్యకలాపాలను పరిశీలించారు. చెక్‌పోస్టుల ద్వారా మెరుగైన ఫలితాలు సాధించేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. వేసవి నేపథ్యంలో చెక్‌పోస్టు అధికారులు, సిబ్బందికి చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గరికపాడు, జొన్నలగడ్డ, ముత్యాల, గంద్రాయి, గంగినేని పాలెం తదితర అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులతో పాటు అంతరజిల్లా, జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద పటిష్ఠ నిఘా ఉన్నట్లు తెలిపారు. చెక్‌పోస్టుల పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించడం జరుగుతోందని లోపాలు ఏవైనా ఉంటే వెంటనే చక్కదిద్దుతున్నట్లు తెలిపారు. పోలీస్, ఎక్సైజ్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సిబ్బందితో పాటు కేంద్ర బలగాలు, ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు సమర్థవంతంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు రూ.3.25 కోట్ల నగదు, రూ.30.67 లక్షల విలువైన మద్యం, రూ.7.35 లక్షల విలువైన మత్తు పదార్థాలు, రూ.2.32 కోట్ల విలువైన లోహాలను సీజ్ చేసినట్లు వివరించారు.

634 సీ-విజిల్ ఫిర్యాదుల పరిష్కారం

జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు సీ-విజిల్ ద్వారా 634 ఫిర్యాదులురాగా అన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఓటర్ హెల్ప్‌లైన్, నేషనల్ గ్రీవెన్స్ సర్వీసెస్ పోర్టల్ ద్వారా వచ్చిన మొత్తం 1,635 ఫిర్యాదుల్లో 1,609 ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియ పూర్తయిందని, మిగిలినవి పురోగతిలో ఉన్నాయన్నారు. ఓటరు హెల్ప్‌లైన్ ద్వారా వచ్చిన 288 ఫిర్యాదులనూ పరిష్కరించినట్లు తెలిపారు.ఎన్‌జీఎస్‌పీ ద్వారా వచ్చిన 499 ఫిర్యాదుల్లో 491 ఫిర్యాదులను, వాట్సాప్ నంబరు 9154970454 ద్వారా వచ్చిన 38 ఫిర్యాదుల్లో 34 ఫిర్యాదులు, కాల్ సెంటర్ 0866-2570051 ద్వారా వచ్చిన 24 ఫిర్యాదులను పరిష్కరించినట్లు తెలిపారు. కంప్లయింట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా వచ్చిన 66 ఫిర్యాదుల్లో 58 ఫిర్యాదులను, సీఈవో మెయిల్స్ ద్వారా వచ్చిన 14 ఫిర్యాదుల్లో 11 ఫిర్యాదులు, జిల్లా ఎన్నికల అధికారి స్థాయిలో మీడియా మానిటరింగ్ ద్వారా 72 అంశాలకు సంబంధించి 69 అంశాలను పరిష్కరించినట్లు తెలిపారు. ప్రతి ఫిర్యాదుపైనా ప్రత్యేకంగా దృష్టిసారించి పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. సీ-విజిల్ ద్వారా తిరువూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 67 ఫిర్యాదులు, విజయవాడ పశ్చిమ నుంచి 14, విజయవాడ సెంట్రల్ నుంచి 89, విజయవాడ తూర్పు నుంచి 101, మైలవరం నుంచి 22, నందిగామ నుంచి 180, జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 157, ఇతర పోలింగ్ స్టేషన్ల పరిధి నుంచి 4 సీ-విజిల్ ఫిర్యాదులను పరిష్కరించినట్లు తెలిపారు.

శివాపురంలో శ్రీరామ్‌తాతయ్య ఎన్నిక ప్రచారం

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు: జగ్గయ్యపేట నియోజకవర్గం, పెనుగంచిప్రోలు మండలం, శివాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రాత్రి టిడిపిదిబిజెపిదిజనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు కలిసి గ్రామములో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుని వాటికి పరిష్కార మార్గం చూపించిన టిడిపి,బిజెపి,జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య . ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించిన తాతయ్య కి నాయకులు,కార్యకర్తలు మరియు మహి ళలు పెద్ద సంఖ్యలో పాల్గొని హారతులతో ఘన స్వాగతం పలికారు.బిఅనంతరం నారా చంద్రబాబు నాయుడు జన్మదిన పురస్కరించుకొని కే క్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, సర్పంచ్ తేళ్ల లక్ష్మణరావు, మాజీ ఎం పిపి వేగినేటి గోపాలకృష్ణ, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెరుకూరు జనార్దన్, చెరుకూరు శ్రీనివాసరావు, చెరుకూరు వెంకటరమణ, లగడపాటి శంకర్, దేవస్థాన మాజీ చైర్మన్ కర్ల వెంకట నారాయణ, మాజీ జెడ్ పిటిసి.గజ్జి కృష్ణ మూర్తి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ఆవుల రామారావు, బొల్లా వెంకటే శ్వరరావు,మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు, నల్లపునేని కొండ, చుంచు రమేష్, కందిమల్ల హనుమంతరావు, ముండ్లపాటి ప్రసాద్ మాస్టారు,ముండ్లపాటి ప్రభాకర్, బిజెపి నాయకులు అన్నెపాగ ప్రఫుల్ల శ్రీ కాంత్, కల్లూరి శ్రీవాణి,బొడ్డు మల్లికార్జున్ రావు, సోమిశెట్టి కరుణ్ చంద్,జనసేన నాయకులు బాడిశ మురళీకృష్ణ, తునికి పాటి శివ, వినయ్, రామిశెట్టి తిరుమల దేవి,వైఎస్ ఆర్ మాస్టారు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే గులకరాయి డ్రామా

విశాలాంధ్ర- విజయవాడ (గాంధీనగర్) : గత ఎన్నికల సమయంలో కోడికత్తి డ్రామ ఆడి అధికారంలోకి వచ్చినట్లు మరలా అధికారంలోకి రావటానికి గులకరాయి డ్రామా అడుతున్నారని ఏపి ఏమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ అరోపించారు.అదివారం గాంధీన గర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో మాదిగ సంఘా ల జెఎసి అధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటమి భయంతోనే వైయస్ జగన్ గులకరాయి డ్రామా ఆడుతున్నారని, 2019 ఎన్నికలలో వైయస్ జగన్ అధికారంలో రావడానికి ఆడిన డ్రామాల్లో కోడి కత్తి శీను ఐదు సంవత్సరాలు జైల్లో మగ్గాడని, ఇప్పుడు 2024 ఎన్నికలలో గులకరాయి డ్రామాతో మైనర్ అయిన సతీష్‌ను జైల్లో పెట్టడం జరిగిందని, జగన్మోహన్ రెడ్డి గెలవడం కోసం ఎంతమంది దళితలను, బీసీలను, వారి స్వార్థం కోసం ఎంతమందిని బలిస్తారని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వం లో మాదిగ కార్పొరేషన్ కి ఒక రూపాయి నిధులు ఇవ్వలేదన్నారు. . కేంద్రం నుంచి వచ్చిన ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు కూడా సక్రమంగా అమలు చేశారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఒక్కసారి అవకాశం ఇవ్వమన్నాడని అవకాశం ఇస్తే దళితులకే భద్రత లేదని, మా ఓట్ల ద్వారా గెలిచి మాల,మాదిగల కు వ్యతిరేకంగా చేస్తున్నారని, మాకు స్వేచ్ఛ లేదని, చంద్రబాబు అధి కారంలోకి వస్తే మాకు న్యాయం జరుగుతుందని,తాము రాష్ట్ర వ్యాప్తంగా 50 లక్షల మంది ఉన్నా మని వారు అందరు టిడిపి కూటమి అధికారంలోకి రావటానికి కృషి చేస్తారన్నారు. జగన్మోహన్ రెడ్డి గత ఎన్నికల్లో వారి అవసరాల కోసం పార్టీ జెండాలు మోయటం కోసం ఎస్సీ కులాలని వాడుకుంటున్నారని మరోకసారి మోస ఓవద్దు అన్నారు. ఈ సమావేశములో వనం నాగేశ్వరరావు,యర్రంశెట్టి ప్రసాద్ రెల్లి,కొదమల బెంజిమన్,పందిటి సుబ్బయ్య,వేజెండ్లసుబ్బారావు,తదిత రులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న చిన్నారుల 'సందడి'

విశాలాంధ్ర-విజయవాడ: అపరిమితమైన సృజనాత్మకత, అస మానమైన ప్రతిభతో చిన్నారులు ఆలపించిన సంగీతం, నృత్యాభినయం చూపరులను మంత్రముగ్ధుల్ని చేశాయి. అభ్యాస విద్యాలయం వార్షికోత్సవం స్థానిక సిద్ధార్థ ఆడిటోరియంలో ఆదివారం కోలా హలంగా జరిగింది. సందడి కేవలం ఒక సంఘటనగా కాకుండా విద్యార్థుల సంపూ ర్ణ అంకితభావం, నైపుణ్యానికి నిదర్శ నంగా నిలిచింది. చిన్న చేతితో తయారు చేసిన ఆసరా నుండి గొప్ప వేదిక సెట్టింగ్ వరకు, ప్రతి అంశం అభిరుచి, చాతు ర్యంతో నిండి ఉంది.డ్రమ్స్, పగడీ లు, లెజిమ్‌లు, మరిన్నింటితో అలంక రించబడిన శక్తివంతమైన గ్రామం, అటవీ సెట్టింగ్‌లు. సున్నితంగా రూపొందించిన గాజులు, చీలమండలు, చెవిపోగులు, నెక్లెస్‌లతో సహా చేతితో తయారు చేసిన ఆభరణాల క్లిష్టమైన వివరాలు ఆశ్చర్యాన్ని కలిగించాయి. ప్రతిదీ మనం జరుపుకునే గొప్ప సాంస్కృతిక వస్త్రాలను ప్రతి బింబించింది. సందడి కేవలం దృశ్యం మాత్రమే కాకుండా సహకారం పట్టుదల వేడుకకు ప్రతిగా నిలిచింది. ప్రతి కళా ఖండం వెనుక ఈ కార్యక్రమం విజయ వంతం కావడానికి సెలవులు, పండుగ రోజులలో కూడా ఎటువంటి ప్రయత్నాన్ని విడిచిపెట్టని అంకితభావం గల ఉపాధ్యా యుల తిరుగులేని మద్దతు, మార్గదర్శ కత్వం కారణంగా చెప్పవచ్చు. ప్రతి విద్యా ర్థి ఈ సాంస్కృతిక దృశ్యంలో భాగ స్వా ములు కావటం విశేషం. సినిమా పాట లు, డ్యాన్సులకు తావులేకుండా సాంప్ర దాయ నృత్యాల నుండి సమకాలీన ప్రదర్శనల వరకు చిన్నారులు ఆకర్షణీ యమైన ప్రదర్శన చేశారు. చిన్నారుల సందడి చూపకులకు మరపురాని అను భవం అందించింది. అభ్యాస విద్యాలయ కరస్పాండెంట్ జ్యోత్స్న పర్యవేక్షించారు. ప్రిన్సిపల్ వైవి.కృష్ణ, వైస్ ప్రిన్సిపల్ మాలతీలత నిర్వహణలో జరిగింది.

బందరు రోడ్డులో బైక్‌లపై హల్‌చల్...

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): నగరంలోని అత్యంత ముఖ్యమైన ప్రధాన రహదారి బందరు రోడ్డుపై అర్ధరాత్రి వేళ యువత రెచ్చిపోతున్నారు. మత్తులో బైక్‌లపై విన్యాసాలు చేస్తూ రోడ్డుపై వెళ్లేవారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే వారిపైకి దూసుకువెళ్లి బెదిరిస్తున్నారు. దీంతో మత్తులో తూలుతూ బైక్‌లపై చక్కర్లు కొడుతున్నవారి జోలికి వెళ్లేందుకు ఎవరూ సాహసించడం లేదు. వాస్తవానికి బందరు రోడ్డులో పోలీసుల గస్తీ నిరంతరం ఉంటుంది. ఇందిరాగాంధీ స్టేడియం వద్ద సీపీ కార్యాలయం, ఏఆర్ పోలీసు కార్యాలయాలు, ఇతర ఉన్నతాధికారుల నివాస బంగళాలు కూడా ఉన్నాయి. అయినా అదే మార్గంలో నిత్యం కొందరు యువతీ యువకులు బైక్‌లపై విన్యాసాలు చేస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు.

బెంజ్ సర్కిల్ నుంచి మొదలు...

నిత్యం అర్ధరాత్రి ఒంటి గంట నుంచి ఖరీదైన మూడు, నాలుగు బైక్‌లపై యువతీ, యువకులు హల్ చేస్తుంటారు. కొన్నిసార్లు బైక్‌లు పదుల సంఖ్యలో ఉంటాయి. అందరూ మత్తులో జోగుతూ కర్రలు, ప్లాస్టిక్ పైపులు చేతపట్టుకుని బైక్‌లపై తూలుతూ దూసుకువెళు తుంటారు. బెంజ్ సర్కిల్ వద్ద నుంచి మొదలై రాఘవయ్యపార్కు సిగ్నల్ వరకు వచ్చి.. మళ్లీ తిరిగి వెళ్లిపోతుంటారు. ఈ క్రమంలో ఒక్కసారిగా బైక్‌లను వేగంగా నడుపుతూ.. సడెన్‌గా బ్రేక్‌లు వేస్తూ.. రకరకాల విన్యాసాలు చేస్తూ.. కేకలు వేస్తూ... పక్కన వెళ్లే వారి బైక్‌లపైకి దూసుకువెళ్లి సడెన్‌గా బ్రేక్‌లు వేసి భయపెడుతుంటారు. ముఖ్యంగా ఒంటరిగా బైక్‌పై వెళ్లేవారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. కార్లలో వెళ్లేవారిపై అసభ్యకరంగా కామెంట్లు చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారు. ఒకవేళ ఎవరైనా వారివైపు చూస్తే రెచ్చిపోయి గొడవకు వస్తున్నారు. దీంతో భయపడి ఎవరూ వారిజోలికి వెళ్లడం లేదు. ఒకరిద్దరూ పోలీసులు వారిని చూసినా వేగంగా వెళ్లిపోతుండటంతో పట్టించుకోవడం లేదు. ఈ నేపథ్యంలో అర్ధరాత్రివేళ బస్టాండ్, రైల్వే స్టేషన్‌కు వెళ్లేవారు, వన్‌టౌన్ వైపునకు వెళ్లేవారు బందరు రోడ్డు అంటే భయపడే పరిస్థితి నెలకొంది. తక్షణమే పోలీసు అధికారులు స్పందించి బందరు రోడ్డులో ఇటువంటి ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఎన్నికల్లో వైసీపీ, టీడీపీలకు బుద్ధి చెప్పండి

-సీపీఎం సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి సీహెచ్.బాబూరావు

విశాలాంధ్ర-విజయవాడ: పేద, మధ్య తరగతి ప్రజలను టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలలోని ప్రజాప్రతినిధుల వంచించారని వారికి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఇండియా కూటమి తరుపున పోటీ చేస్తున్న సీపీఎం సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి సీహెచ్.బాబూరావు కోరారు. 63వ డివిజన్‌లో ఆదివారం రాజీవ్ నగర్, వడ్డెర కాలనీ, ఊడా కాలనీ, ఎల్ఐజీ, ఎంఐజీ కాలనీలలో ఇండియా వేదిక పార్టీలైన సీపీఎం, కాంగ్రెస్, సీపీఐ నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ పార్టీలు ఫిరాయించే నేతలకు ఓటు వేసి ఓటు వృధా చేసుకోవద్దన్నారు. భూ కబ్జాలు, వివాదాలు, అవినీతిలో కొట్టుమిట్టాడుతున్న నేతలను ఓడించాలన్నారు. ప్రభుత్వాలకు భజన చేసే వారిని కాకుండా ప్రభుత్వాలు నిలదీసే వారిని గెలిపించాలని కోరారు. ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేసి ఓట్లను అభ్యర్థించారు. నాడు-నేడు కార్యక్రమం పేరుతో గత నాలుగు సంవత్సరాలుగా అసంపూర్తిగా మిగిలిపోయిన మున్సిపల్ స్కూల్ భవనాలను, ఉడా కాలనీలో సీఆర్‌డీఏ ద్వారా అమ్మకానికి పెడుతున్న భూములను పరిశీలించారు. ధరలు, పన్నులు పెంచి ఉపాధిని దెబ్బతీసి, సరైన వేతనాలు ఇవ్వకుండా పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలను బీజేపీ, వైసీపీ, ప్రభుత్వాలు, గతంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం అతలాకుతలం చేశాయని విమర్శించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో సీపీఎం నేతలు కే శ్రీదేవి, బి రమణరావు, కే దుర్గారావు, ఝాన్సీ, సిహెచ్ శ్రీనివాస్, పీరు సాహెబ్, సాంబిరెడ్డి, బొంగు రాంబాబు, నాగేశ్వరరావు, దయా రమాదేవి, కమల, సూరిబాబు, బ్రహ్మం, ప్రసాద్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి అనంత రామకృష్ణప్రసాద్ రాజీనామా

విశాలాంధ్ర-విజయవాడ : ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ చైర్మన్ విష్ణువర్ధల అనంత రామకృష్ణ ప్రసాద్ (అమ్మ ప్రసాద్) వైసీపీ కి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు ఆదివారంలో నిర్వహించిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఎలాంటి పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ లేదని ఒక సామాన్య వ్యక్తికి ఇటువంటి పదవి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి జగన్ కు కృతజ్ఞతలు అన్నారు. తాను రాజశేఖర్ రెడ్డి అభిమానిని 2018 వైఎస్ఆర్సిపి లో పనిచేయాలని సోషల్ మీడియా ద్వారా జగన్ ను పొగుడుతూ 175 ఎమ్మెల్యే 25 ఎంపీలు సీట్లు గెలవాలని వేద పండితులు చేత పూజలు జరిపించానన్నారు నాకు సోషల్ మీడియాలో పట్టు ఉన్నందున, వాక్చా తుర్యం ఉన్నందున, నేను సోషల్ మీడియాని వేదికగా ఎంచుకున్నానని, దీనికి లక్షల రూపాయలు ఖర్చు పెట్టానని, నేను ఏప్పుడు కూడా పార్టీ నుండి సహాయం పొందలేదని, నేను చేయమని అడగలేదని అన్నారు. నా క్రియేటివిడిని సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు సజ్జల భార్గవ్ రెడ్డి సోషల్ మీడియా చైర్మన్ గా వచ్చినాక మమ్మల్ని పట్టించుకోకుండా మమ్మల్ని నాశనం చేశారని అన్నారు. తనను సజ్జల రామకృష్ణారెడ్డి ఎప్పుడు కూడా సీఎంని కలవనీలేదని, ఈ పార్టీలో ఎదగనివ్వరని వాళ్ళని తొక్కి వేస్తారని అందుకే పార్టీకి, పదవికి రాజీనామా చేశానని, నా రాజీనామా లేఖలను సజ్జల రామ కృష్ణారెడ్డికి, పార్టీ ఆఫీసుకి పంపించాను అన్నారు ఈ ప్రభుత్వం సంక్షేమం అంటూ సంక్షోభం చేస్తుందని, ఏ ప్రభుత్వము లిక్కర్ వ్యాపారం, ఇసుక వ్యాపారం చేయదని, సీఎం కోటరీ దాటి బయటికి రావటం లేదని, ఇది పార్టీ లాగా అనిపించలేదు. పార్టీ వ్యాపార సంస్థ అని, రేపు జరగబోయే ఎన్నికలలో నెల్లూరు జిల్లా నుండి శ్రీకాకుళం వరకు సునామీ లాంటి వార్త వింటారని అన్నారు. ఓట్లు అమ్ముకుంటే మీరు ఉరితాడు బిగించుకున్నట్లేనని, మంచివారిని రాజకీయాల్లోకి రాకుండా సామాన్యులుగా చేస్తున్నారని, ఓటు అమ్ముకుంటే వళ్ళు అమ్ముకున్నట్లేనని, అన్యాయం పోవాలని, నిజం గెల వాలని, వ్యాపారాలు చేసే ప్రభుత్వాలు ఉండకూడదని, అవినీతిపరులు సామా న్యుల రక్తాన్ని జలగల పీలుస్తున్నారని, నిజమైన నాయకుడు పవన్ కళ్యాణ్ అని రెండు చోట్ల ఓడిపోయిన ప్రజల్లోనే ఉన్నాడని, నాకు పవన్ కళ్యాణ్ అంటే ఇష్టమని రేపు కనకదుర్గమ్మ అమ్మవారు గుడికెళ్లి దర్శనం చేసుకుని నా భవిష్యత్తు నిర్ణయాన్ని ప్రకటిస్తానని అన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

పవన్ కళ్యాణ్‌ను విమర్శించే అర్హత పోతిన మహేష్‌కు లేదు:బాడిత శంకర్

విశాలాంధ్ర- విజయవాడ (గాంధీనగర్) : పవన్ కళ్యాణ్‌ను విమర్శించే అర్హత పోతిన మహేష్‌కు లేదని మరొక సారి పిచ్చిపిచ్చిగా మాట్లాడితే గుడ్డలూడదీసి తంతానని బహిరంగంగా చెప్తున్నా అని జనసేన పార్టీ రాష్ట్ర కన్వీనర్ బాడిత శంకర్ హెచ్చరించారు. అదివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్యాకేజీ స్టార్ పోతిన మహేష్ జనసేన పార్టీలో జెండా పట్టుకున్నప్పుడే నువ్వంటే ఎవరో నగర ప్రజలకు తెలిసింది అన్న సంగతి మర్చిపోరాదన్నారు. నగర అధ్యక్షుడిగా ఉండి జనసేన పార్టీని అడ్డం పెట్టుకొని నువ్వు ఎన్ని పాపాలు చేశావో ప్రజలకు తెలుసు అన్నారు. మాట్లాడితే అమ్మవారి భక్తుడిని అంటావ్ అటువంటి ఆయన అమ్మవారి గుడిలో క్షవరాల దగ్గర నుంచి లడ్డు తయారు చేసే వరకు కాంట్రాక్టర్ దగ్గర ప్రతి నెల ఎంత తీసుకుంటున్నావు అనేది నా దగ్గర చిట్టా ఉంది.బహిరంగ చర్చకు వస్తే నిరూపించటానికి సిద్దంగా ఉన్నారా అనే సవాల్ విసిరావ్ కదా కృష్ణా నదిలో స్నానం చేసి అమ్మవారికి ప్రమాణం చేసి బహిరంగ సభకి రెడీగా ఉందాం వస్తావా అని సవాల్ విసిరారు. మరొక్కసారి కళ్యాణ్ గురించి పిచ్చిపిచ్చిగా మాట్లాడితే తగిన బుద్ధి చెపుతామన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన సెంట్రల్ కన్వీనర్ కెఎస్ఎన్ మూర్తి,చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ శ్యాం ప్రాద్,గంజి పవన్,రాజనాయుడు,దాసరి నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

ఒంటరి మహిళకు అండగా మైత్రీ ఫౌండేషన్

విశాలాంధ్ర- పెడన : ఒంటరి మహిళకు మైత్రి ఫౌండేషన్ అండగా నెలషి వితరణగా అందించారు.పెడన పట్టణంలోని 10 వ వార్డు రాజీవ్ నగర్ కాలనీ కి చెందిన కందుకూరి సంతోషమ్మ (36) భర్త సుమారు నెల రోజుల క్రితం అనారోగ్యంతో చనిపోయాడు. పిల్లలు లేరు. ప్రస్తుతం ఒంటరిగా ఉంటూ ఇల్లు కూడా గడవక ఇబ్బందులు పడుతుండడం గమనించిన స్థానికులు సాయం చేయమని మచిలీపట్నం మైత్రీ ఫౌండేషన్ ను సంప్రదించగా వెంటనే స్పందించిన ఫౌండేషన్ ప్రతినిధులు ఈరోజు ఆ మహిళకు 2 నెలలకు సరిపడా బియ్యం మరియు నిత్యావసర సరుకులు వితరణ చేశారు.ఈకార్యక్రమంలో కాలనీ పెద్దలు బైలపాటి తుకారం, రాజు , మైత్రీ ఫౌండేషన్ అధ్యక్షులు వేణు కుమార్,కార్యదర్శి రాధా కృష్ణ, సభ్యులు బసవ,వక్కంటి రమాదేవి,రిలాక్స్ ప్రసాద్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-విజయవాడ: మొగల్రాజపురం సెక్షన్, మహాత్మా గాంధీ ఇండోర్ విద్యుత్ ఉపకేంద్రం, 11కేవీ జమ్మి చెట్టు ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మత్తులు, మెయింటెనెన్స్ నిమిత్తం సోమవారం ఉదయం 8 నుండి 10 గంటల వరకు వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఏపీ సీపీడీసీఎల్ విజయవాడ టౌన్ కార్యనిర్వాహక ఇంజనీరు బీవీ సుధాకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు ఇవే

మధు గార్డెన్ ఏరియా, కిలారి బుచ్చిబాబు రోడ్, ఏఎస్ రామారావు రోడ్డు, శాంతినగర్, జమ్మి చెట్టు సెంటర్, జమ్మి చెట్టు రోడ్, వుడ్ పేట మొత్తం ఏరియా, బాడవ పేట మొత్తం ఏరియా, జాన్ స్ట్రీట్, కారం మిల్లు రోడ్, గంగానమ్మ టెంపుల్ వీధి, స్టేడియం వాటర్ ట్యాంక్ రోడ్డు తదితర ప్రాంతములు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

నగరంలో అర్అర్అర్ ఎగ్జిబిషన్ ప్రారంభం

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట : బందరు రోడ్డు లోని వజ్ర గ్రౌండ్స్ లో నూతనంగా ఆర్ ఆర్ ఆర్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు.ఆర్ ఆర్ ఆర్ సెట్టింగులతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను ఎగ్జిబిషన్ సొసైటీ మాజీ కార్యదర్శి మలినేని నారాయణ ప్రసాద్, నంది అవార్డ్స్ జ్యూరీ మెంబర్,ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ ప్రధాన కార్యదర్శి,నటుడు నందివాడ నాని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో పిల్లలకు ఆటవిడుపు కోసం ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ నందు జైంట్ విల్, మేరి కొలంబస్ ,బ్రేక్ డాన్స్ ,డ్రాగన్ ట్రైన్, ఇండియన్ టొరాటోరా, ఇటాలియన్ ఐటమ్స్ వంటి ప్రత్యేకమైన ఆట వస్తువులు ఉన్నాయన్నారు. ప్రతిరోజు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఎగ్జిబిషన్ కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వజ్ర గ్రౌండ్స్ అధినేత వల్లూరి రవితేజ, మాజీ ప్రిన్సిపాల్ దొంతాల ప్రకాష్, నిర్వాహకులు నందివాడ కిరణ్ అడపా ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు

కోటేశ్వరరావు విజయానికి కృషి చేద్దాం

విశాలాంధ్ర-విజయవాడ: పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి జి కోటేశ్వరరావు విజ యానికి మిత్రపక్షాలను కలుపు కుని కృషి చేద్దామని ఇండియా కూటమి సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు స్థానిక 35వ డివిజన్‌లో సీపీఐ, సీపీఎం పార్టీల నాయకుల సమావేశం భూపేష్ గుప్త గ్రంథాలయంలో ఆదివారం జరిగింది, ఈ సమావేశంలో భవిష్యత్తు కార్యక్రమాలు గురించి చర్చించారు. ఈ సమావేశంలో 35 కార్యదర్శి పొలిమేర తాతారావు రామకృష్ణ, లక్ష్మీ,దుర్గమ్మ సీపీఎం నాయకులు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ధ్వజస్తంభం ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్

విశాలాంధ్ర- కంచికచర్ల:కంచికచర్ల పట్టణంలో శ్రీ బాలా విఘ్నేశ్వర స్వామి స్వామి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఆదివారం ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పాల్గొన్నారు. ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు ఎమ్మెల్సీడాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ని శాలువాలతో ఘనంగా సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కంచికచర్ల పట్టణంలోని నాయి బ్రాహ్మణ కుటుంబాలతో ప్రత్యేకంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమం లో సొసైటీ ఛైర్పర్సన్ కాలవ పెద్ద బాబు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.